ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 01.08.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేరళ వయనాడ్ జిల్లాలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 250కి పెరిగింది.
2. కేరళ విషాదంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంతాపం తెలిపారు.
3. భారీ వర్షాల నేపథ్యంలో అనేక చోట్ల నీరు నిలిచిపోవడంతో దేశ రాజధాని ఢిల్లీలోని విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది.
4. భారత్- శ్రీలంక మధ్య మూడు వన్డే మ్యాచ్ ల క్రికెట్ సిరీస్ రేపు ప్రారంభం కానుంది.

**MORN. WAYANAD LANDSLIDE:** కేరళ వయనాడ్ జిల్లాలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 250కి పెరిగింది. మరో 179 మందిని సైన్యం కాపాడింది. శిథిలాల నుంచి మరో 4 మృతదేహాలను వెలికితీశారు. అత్తామల, ముండక్కై, చూరల్ మల, తదితర ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. డాగ్ స్క్వాడ్ సాయం తీసుకుంటున్నారు. వయనాడ్ జిల్లా కలేక్టరేట్ కార్యాలయంలో కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, అఖిల పార్టీ సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఉన్నతాధికారులతోనూ సమీక్ష జరిపారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేడు వయనాడ్ సందర్శిస్తారు. మెప్పాడిలోని మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాన్ని ఆయన సందర్శిస్తారు. బాధితులను పరామర్శిస్తారు. **(NSD)**

**RS-HM :** వయనాడ్‌లో భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడతాయన్న ముందస్తు హెచ్చరికలను కేరళ ప్రభుత్వానికి జులై 23న , మళ్లీ 24 , 25 తేదీల్లో అందించామని హోంమంత్రి అమిత్ షా తెలిపారు. వయనాడ్‌లో జరిగిన విధ్వంసంపై రాజ్యసభలో మాట్లాడుతూ.. అమిత్ షా - 26వ తేదీన 20 సెంటీమీటర్లకు మించి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని , కొండచరియలు విరిగిపడటం, బురద ప్రవాహాలు, ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని మరో హెచ్చరిక జారీ చేసినట్లు చెప్పారు. తొమ్మిది ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను ముందుగానే కేరళకు పంపించామని , అయితే కేరళ ప్రభుత్వం ప్రజలను సకాలంలో సురక్షిత ప్రాంతాలకు

తరలించలేదని పేర్కొన్నారు.  ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాల రాకతో కేరళ ప్రభుత్వం అప్రమత్తమై ఉంటే వయనాడ్‌లో నష్టాలను తగ్గించ గలిగేవారిమని హోంమంత్రి పేర్కొన్నారు.  కనీసం ఏడు రోజుల ముందుగానే ప్రకృతి వైపరీత్యాల హెచ్చరికలను అందించగల సామర్థ్యం ఉన్న నాలుగు దేశాలలో భారతదేశం ఒకటి అని అమిత్  షా తెలిపారు.    కేంద్ర ప్రభుత్వం కేరళ ప్రభుత్వానికి  , ప్రజలకు అండగా నిలుస్తుందని హోంమంత్రి పేర్కొన్నారు.  **(NSD)**

**CONDOLENCE MESSAGE-WAYANAD LANDSLIDES :** కేరళ విషాదంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంతాపం తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన తన సంతాప సందేశాన్ని పంపారని రష్యా దౌత్య కార్యాలయం తెలిపింది. కొండచరియలు విగిరిపడిన ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని పుతిన్ తన సందేశంలో పేర్కొన్నారు. మరోవైపు భారత్ లోని ఇరాన్ దౌత్య కార్యాలయం కూడా బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపింది. **(NSD)**

**DELHI-SCHOOLS :** భారీ వర్షాల నేపథ్యంలో అనేక చోట్ల నీరు నిలిచిపోవడంతో దేశ రాజధాని ఢిల్లీలోని విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటిస్తూ ఢిల్లీ విద్యాశాఖ మంత్రి అతిషి ప్రకటన విడుదల చేశారు. మరోవైపు ఢిల్లీలోని 4 సెక్టార్లలో దట్టమైన మేఘాలు కమ్ముకున్నాయి. ఢిల్లీలో ఈ నెల 5 వరకు భారీ వర్షాలు కురుస్తాయని, అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని అధికారులు సూచించారు. మరోవైపు ఇండిగో, ఎయిరిండియా, స్పైస్ జెట్, విస్తారా విమానాలను దారి మళ్లించారు. నీరు నిలిచి ఉన్న ప్రాంతాల్లో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆదేశాలు జారీ చేశారు. **(NSD)**

**VIETNAM PM :** వియత్నాం ప్రధాన మంత్రి ఫామ్ మిన్ చిన్   భారత్ లో పర్యటిస్తున్నారు.  పలువురు మంత్రులు,  వాణిజ్యవేత్తలతో సహా ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కూడా ఆయనతో పాటు      భారత్ కు వచ్చింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో    ఆయన  ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు  .  రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ లను కూడా వియత్నాం ప్రధాని కలుసుకుంటారు. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ తోనూ వియత్నాం ప్రధానమంత్రి చర్చలు జరుపుతారు. 2016లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వియత్నాం పర్యటన సందర్భంగా భారతదేశం , వియత్నాంల  మధ్య చారిత్రక, నాగరికత సంబంధాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఎదిగాయ   ని  విదేశాంగ మంత్రిత్వ శాఖ    ఒక ప్రకటనలో పేర్కొంది. **(NSD)**

**PREZ GOVERNORS CONFERENCE:** రాష్ట్రపతి భవన్ లో గవర్నర్లతో రేపటి నుంచి ప్రారంభమయ్యే రెండు రోజుల సదస్సుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షత వహిస్తారు. ఈ సదస్సుకు అన్ని రాష్ట్రాల గవర్నర్లు హజరవుతారని రాష్ట్రపతి కార్యాలయం తెలిపింది. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు కూడా ఈ సదస్సుకు హాజరవుతారు. నీతి ఆయోగ్ సిఈవో తో పాటు ప్రధానమంత్రి కార్యాలయ సీనియర్ అధికారులు, హోం మంత్రి కార్యాలయ అధికారులు సదస్సుకు హాజరవుతారు. కొత్తగా తీసుకొచ్చిన మూడు చట్టాల అమలు, ఉన్నత విద్యలో సంస్కరణలు, ఇతర అభివృద్ధి అంశాలపై ప్రధానంగా చర్చిస్తారు. **(NSD)**

**RAJASTHAN GOVERNOR :** రాజస్థాన్ రాష్ట్ర గవర్నర్గా హరి భావూ కిసన్ రావ్ బాగ్డే - ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన న్యాయమూర్తి - మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ - గవర్నర్గా బాగ్డేతో ప్రమాణం చేయించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జారీ చేసిన గవర్నర్ నియామక పత్రాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సుధాన్ష్ పంత్ చదివి వినిపించారు. **(NSD)**

**TELANGANA GOVERNOR :** త్రిపుర మాజీ ఉపముఖ్యమంత్రి జిష్ణుదేవ్ వర్మ తెలంగాణ గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే కొత్త గవర్నర్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడ్డాక నాలుగో గవర్నర్ గా జిష్ణుదేవ్ వర్మ బాధ్యతలు చేపట్టారు. శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ప్రతిపక్ష నేతలు ప్రముఖులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. **(MSL)**

**DHARMENDRA PRADHAN :** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నేషనల్ అప్రెంటిస్‌షిప్ , ట్రైనింగ్ స్కీమ్ 2.0 పోర్టల్‌ను ప్రారంభించారు. కొత్త ఢిల్లీలో ప్రత్యక్ష బదిలీ పద్ధతి ద్వారా అప్రెంటిస్‌లకు 100 కోట్ల రూపాయల స్టైపెండ్‌లను పంపిణీ చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్ వంటి వివిధ రంగాలలో శిక్షణ పొందు తున్న అప్రెంటీస్లకు ఈ స్టైఫండ్ పంపిణి చేశారు . ఈ ఏడాది బడ్జెట్‌లో నైపుణ్యం, ఉపాధిని పెంపొందించడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన్నట్లు ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు. **(NSD)**

**RS- NIRBHAYA FUND:** 2023-24 ఆర్ధిక సంవత్సరంలో నిర్బయ ఫండ్ కింద – ప్రభుత్వం- మొత్తం 7 వేల 212 కోట్ల 85 లక్షల రూపాయలను కేటాయించింది. మహిళా , శిశు అభివృద్ధి శాఖ మంత్రి

అన్నపూర్ణా దేవి రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానమిస్తూ, మంత్రిత్వ శాఖలు, విభాగాలు విడుదల చేసిన మొత్తం నిర్భయ ఫండ్ నుండి సుమారు ఐదు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు చెప్పారు. **(NSD)**

**PM-ANSHUMAN GAEKWAD :** టీమ్ఇండియా మాజీ క్రికెటర్ , హెడ్ కోచ్ అన్షుమన్ గైక్వాడ్ కన్నుమూశారు. కొంతకాలంగా రక్త క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన.. బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. గైక్వాడ్ 1974-84 మధ్య 40 టెస్టులు, 15 వన్డేల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. గైక్వాడ్ 1997-99 మధ్య టీమ్ఇండియాకు కోచ్‌గా కూడా పని చేశారు. మరోవైపు గైక్వాడ్ మరణంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. క్రికెట్ రంగానికి ఆయన చేసిన సేవలను మోదీ గుర్తు చేశారు. గైక్వాడ్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు కూడా ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గైక్వాడ్ మృతిపై కేంద్రహోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంత్రి వ్యక్తం చేశారు. దిగ్గజ క్రికెటర్ ను భారత క్రికెట్ కోల్పోయిందంటూ ఆయన సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేశారు. BCCI కార్యదర్శి జే షా కూడా గైక్వాడ్ మరణంపై సంతాపం తెలిపారు. **(NSD)**

**INDIA vs SRI LANKA ODI :** భారత్- శ్రీలంక మధ్య మూడు వన్డే మ్యాచ్ ల క్రికెట్ సిరీస్ రేపు ప్రారంభం కానుంది. కొలంబొలోని ప్రేమదాస స్టేడియంలో తొలి వన్డే జరగనుంది. మిగతా రెండు 2 మ్యాచులు ఈ నెల 4,7వ తేదీల్లో జరగనున్నాయి. భారత జట్టుకు రోహిత్ శర్మ నేతృత్వం వహిస్తారు. విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యార్, వన్డే జట్టులో ఉన్నారు. భారత్ ఇప్పటికే 3 మ్యాచ్ ల టీ20 సిరీస్ ని సూర్యకుమార్ కెప్టెన్సీలో గెలుచుకుంది. **(NSD)**

**V/C SAVIO- PARIS OLYMPICS :** పారిస్ ఒలింపిక్స్ హాకీ పోటీల్లో భాగంగా భారత్ నేడు బెల్జియం జట్టుతో తలపడుతుంది. బ్యాడ్మింటన్ లో రాంకిరెడ్డి- చిరాగ్ శెట్టి జోడి మలేషియా జోడితో తలపడుతుంది. భారత షట్లర్లలు హెచ్, ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్ నేడు బరిలో నిలుస్తారు. **(NSD)**

**MORN. WAYANAD LANDSLIDE :** In Kerala, the death toll in the massive landslide that wrecked havoc in Wayand district has crossed 250. The Indian Army said, it evacuated 179 stranded people and recovered four bodies from the lanslide hit areas in Wayanad yesterday. The search operations by relief columns at Attamala, Mundakkai and Chooralmala resumed this morning. One dog squad each has been attached to the search teams. Five JCBs have been shifted to the other side of a stream to clear the debris. The launching of the 190 ft bridge across the stream at Chooralmala continued late into the night, and will be completed by afternoon today. The bridge is crucial to transport men, heavy machinery, and other materials to the landslide affected areas. Kerala Chief Minister Pinarayi Vijayan will chair an all party meeting at the District Collectorate in Wayanad this

morning. He will also hold another meeting with officials prior to the all party meeting. Leader of Opposition in the Lok Sabha, Rahul Gandhi is scheduled to visit Wayanad today. He will visit relief camps at a couple of schools in Meppadi and a medical college, where several injured are undergoing treatment.

**RS-HM WAYANAD :** Home Minister Amit Shah has said that an early warning about heavy rainfall and landslides in Wayanad was given to the Kerala government on the 23rd and again on the 24th and 25th of this month. Intervening in the calling attention motion in the Rajya Sabha today on the devastation in Wayanad, Mr. Shah said that on the 26th, another warning was issued indicating a chance of heavy rainfall exceeding 20 centimeters, landslides, mudflows, and potential loss of life. He mentioned that nine NDRF teams were sent to Kerala in advance, but the Kerala government did not evacuate people in time. The Home Minister stated that the losses in Wayanad could have been minimized if the Kerala government had become alert following the arrival of the NDRF teams. Mr. Shah added that India is one of four countries capable of providing natural disaster warnings at least seven days in advance. He said that earlier, several states, including Odisha and Gujarat, used the Centre's early warning system to limit damages. The Home Minister stated that the central government is unwavering in its support of the Kerala government and people to deal with the Wayanad tragedy.

**CONDOLENCE MESSAGE-WAYANAD LANDSLIDES :** Russian President Vladimir Putin sent condolence messages to Prime Minister Narendra Modi and President Droupadi Murmu over landslides in Wayanad, Kerala, that took the lives of over a hundred people and injured many more.The Russian Embassy in India shared a post on X and said, "President of Russia Vladimir Putin sent a condolence message to President of India Droupadi Murmu & Prime Minister of India Narendra Modi over the tragic consequences of the landslides in Kerala." Further, Putin offered his heartfelt condolences and support to India and those affected by the landslides and wished for a speedy recovery. Iran Embassy in India also extended its sympathies to the families who have lost loved ones in the Wayanad landslides.

**DELHI-SCHOOLS :** Delhi Education Minister Atishi has announced that all schools in the national capital government and private will remain closed tomorrow as heavy rains lashed the city and its peripherals, leading to waterlogging in many areas while spelling troubles for commuters. Meanwhile, the India Meteorological Department (IMD) has said that clouds have converged over the national capital from all four sectors, as it issued an advisory urging Delhi residents to avoid going out if not necessary. It has also forecast that rainy conditions will continue in the national capital till August 5. Many airlines, including IndiGo, Air India, Vistara, and SpiceJet, have issued advisories about flights getting diverted and asking passengers to leave for airports early and keep checking the status of their flights. Delhi Lt Governor Vinai Kumar Saxena has directed all the concerned officials to remain on alert and address issues in the waterlogging-prone areas, including areas where coaching centres are located.

**RAJASTHAN-GOVERNOR-OATH :** In Rajasthan, Haribhau Kisanrao Bagde took oath as Governor of Rajasthan at Raj Bhawan this afternoon. Chief Justice Manindra Mohan Shrivastava administered the oath of Governor to Mr. Bagde. Chief Secretary Sudhansh Pant read out the warrant of appointment of Governor issued by President Draupadi Murmu. After taking oath, Governor Haribhau Kisanrao Bagde was presented a guard of honour at Raj Bhawan. On this occasion, Chief Minister Bhajan Lal Sharma, Assembly Speaker Vasudev Devnani, Deputy Chief Minister Diya Kumari and Premchand Bairwa, and other dignitaries were present.

**RS- NIRBHAYA FUND:** The government has allocated a total amount of 7212 Crore and 85 lakh

rupees in the financial year 2023-24 under the Nirbhaya Fund. Women and Child Development Minister Annpurna Devi in a written reply in Rajya Sabha today said, the total amount released by the Ministries and Departments and utilized out of the Nirbhaya Fund since inception is around five thousand crore rupees which constitute nearly 76 per cent of the total allocation.

**PM-ANSHUMAN GAEKWAD :** Prime Minister Narendra Modi has expressed grief over the demise of legendary India cricketer and coach Anshuman Gaekwad. In a social media post, Mr Modi said, Shri Anshuman Gaekwad Ji will be remembered for his contribution to cricket. He was a gifted player and an outstanding coach. Pained by his demise. Condolences to his family and admirers. Amit Shah, Minister of Home Affairs tweeted, that deeply saddened by the demise of Anshuman Gaekwad Ji, a legendary cricketer whose cricketing skills enhanced the pride of Indian cricket. The Board of Control for Cricket in India secretary Mr. Jay Shah, said my deepest condolences to the family and friends of Mr Aunshuman Gaekwad. Heartbreaking for the entire cricket fraternity. May his soul rest in peace.

**CRICKET: INDIA vs SRI LANKA ODI :** In Men's Cricket, India will be up against Sri Lanka in a 3-match One-Day International (ODI) series starting tomorrow. The first ODI match will be played at R. Premadasa Stadium in Colombo. The other two matches will take place on August 4th and 7th. All the matches will start at 2:30 PM IST. Rohit Sharma will lead the Indian team in the 50-over format. Virat Kohli and Shreyas Iyer will be the other notable additions to the ODI squad. Earlier, India clean-swept the T20 series 3-0 under Suryakumar Yadav's captaincy. The India-Sri Lanka ODI series will be India's last 50-over series in 2024.

**V/C SAVIO- PARIS OLYMPICS :** Indian athletes will be in action early morning in the French capital today. The men’s 20 km race walk features Paramjit Singh Bisth, Akshdeep singh and Vikash Singh. Meanwhile in the women’s 20 km walk, Priyanka will be India’s lone challenger. In Archery, Pravin Jadhav will clash with China’s Wenchao Kao in the Men’s Individual elimination round Swapnil Kusale is our country’s big hope today in the 50m rifle mens final. In Hockey, India face Belgium in a group B match. In Badminton, strong medal contenders Rankireddy and Chirag Shetty will battle it out against Malaysia's A Chia and W Soh while an all Indian men’s singles round of 16 between HS Prannoy and Lakshya Sen is also lined up in today’s schedule .Stay tuned for our hourly updates and lots more on the Akashvani